**కథ**

# వెలుగు నీడలు

రామకోటి ఉలిక్కిపడి లేచాడు.

చీకట్లో తెలియని తత్తరపాటుతో అలారం టైంపీస్‌ని చేతితో ఒక తోపు తోశాడు. కిందపడి అద్దం పగులుతూ చేసిన చప్పుడికి రామకోటి భీతిల్లాడు. ఎలాగో తడబడుతూ ట్యూబ్‌లైట్ స్విచ్ నొక్కాడు. గదంతా వెన్నెలలాంటి తెల్లదనం పరుచుకుంది.

ఒక్కసారి తన శరీరాన్ని తానే నిమురుకుని సంతోషపడ్డాడు.

అంటే...తను రామ్‌సింగ్ కత్తిపోటుకి చావలేదన్నమాట.

అంతా పీడకలే!

తన ఆయుష్షు ఇంకా ముగియలేదన్నమాట.

ఎంతో రిలీఫ్‌గా ఫీలయి, బట్టలు తగిలించుకుని పార్కుకి బయల్దేరాడు.

ఆరు గంటలకు నగరం వేగంగా బద్ధకాన్ని విరుచుకుంటున్నది.

పార్కులో అందరూ ఉత్సాహంతో ఉరకలేస్తూ జాగింగ్‌లు, వాకింగ్‌లు చేస్తున్నారు.

ఓ మూలగా చేరిన లాఫింగ్ క్లబ్ సభ్యులు బలవంతంగా పెద్దపెట్టున నవ్వుతున్నారు.

పార్కు చుట్టూ ఒక రౌండ్ కాళ్లీడ్చుకుంటూ నడుస్తూ తన పరిస్థితిని ఒకసారి అంచనా వేసుకున్నాడు.

తలపంకిస్తూ ఏదో నిర్ణయానికి వచ్చినవాడిలా మళ్లీ రూముకి నడిచాడు.

గడప దగ్గరున్న పేపరు తెరిచి నాల్గవ పేజీ చూశాడు.

షరా మామూలే అన్నట్టుగా స్టాక్ మార్కెట్ మరో అరవై పాయింట్లు తగ్గింది. తాను మోజుపడి అరవై రూపాయలకు కొన్న 'సాఫ్ట్‌టెక్' షేరు ధర పన్నెండున్నరకి పడిపోయింది.

ఇక తప్పదు. తన గొంతు చుట్టూ ఉరి బిగుస్తున్నది. తనకు అరవై వేల రూపాయలు అప్పిచ్చిన రామ్‌సింగ్ ఇక ఏమాత్రం వదలనని వదలిపెట్టడు. వడ్డీతో లక్షకు చేరిన అప్పుని వెంటనే తీర్చకపోతే ప్రాణాలు తీస్తానని ఎన్నోసార్లు బెదిరించాడు. వారం రోజులుగా అతడి కంట పడకుండా తప్పించుకుంటున్నందుకు తనపై కోపం మరింత పెరిగి ఉంటుంది.

లాభం లేదు...పేదవాడికి స్పెక్యులేషన్ అచ్చిరాదు. పుత్తడి వంటి కంపెనీ అనుకున్నది తాను పెట్టుబడి పెట్టగానే ఇత్తడిలా మారుతున్నది.

తనకిక అప్పుల ఊబి నుంచి బయటపడే అవకాశమే కానరావడం లేదు. ఐ.పి.పెట్టి అప్పుల వాళ్లకు టోకరా ఇచ్చే పెద్దమనుషుల్లా తాను చేయలేడు. ఈ పరిస్థితుల్లో తన ఒంటరి జీవితానికి మరణింపే శరణ్యం.

నైరాశ్యంలో భద్రంగా దాచుకున్న పురుగుమందు మూత విప్పబోయాడు.

అంతలో టెలిఫోన్ గణగణా మ్రోగింది.

'హలో...'' అటువైపు నుంచి మిత్రుడు మురళి గొంతు.

''హలో...'' సాధ్యమైనంత నింపాదిగా జవాబిచ్చాడు.

''రామకోటీ నీకు తెలుసా...రామ్‌సింగ్‌కి నిన్న రాత్రి గుండెనొప్పి వచ్చి హాస్పిటల్‌లో చేరాడంట''

మంచి కబురు కాకున్నా రామకోటి పరిస్థితికి ఎంతో స్వాంతననిచ్చే వార్త.

మెలికలు తిరిగిన కండరాలతో ఎంతో ధృఢంగా ఉండే రామ్‌సింగ్‌కి గుండె నొప్పా?

ఆ కాబూలీవాలాకు అసలు గుండె అంటూ ఉంటేనా నొప్పి రావడానికి!

''రామకోటీ...వింటున్నావా?'' పరాకుగా ఆలోచిస్తున్న రామకోటిని హెచ్చరిస్తూ మురళి అడిగాడు.

''వింటున్నాను మురళీ...ఇంకా చెప్పు విశేషాలు''

''విశేషాలేమున్నాయి? అన్నీ మామూలే. అన్నట్టు 'మహర్దశ' పక్ష పత్రికకు షేర్ మార్కెట్ గురించి 'కాలమ్' రాసే సంగతి ఏం చేశావ్? ఆ పత్రిక సర్క్యులేషన్ బాగా పెరుగుతున్నది. ఆ ఎడిటర్ కూడా మంచోడే. వందో రెండొందలో ముట్టజెప్తాడు...'' మురళి చెబుతుండగా రాలకోటి మస్తిష్కంలో ఓ ఆలోచన స్ఫురించింది.

''ఇప్పుడే రాసి ఆ పత్రిక ఆఫీసుకి వెళ్లిస్తాను. నువ్వు ఆ ఎడిటర్‌తో ఓ మాట చెప్పు'' అన్నాడు ఉత్సాహంగా.

మురళి సరేనని ఫోన్ పెట్టేశాడు.

రామకోటికి ఒక్కసారి ప్రపంచమంతా కొత్తగా కనిపించసాగింది.

రామ్‌సింగ్ కోలుకోవడానికి ఓ నెలరోజులన్నా పడుతుంది. ఈలోగా తన దశ తిరిగి మార్కెట్ పుంజుకుంటే...రామ్‌సింగ్‌కి ఏభై వేలు ఇవ్వగలిగినా తన ఆయుర్దాయాన్ని పొడిగించుకోవచ్చు.

అంటే...ప్రస్తుతానికి పురుగుమందు మూత తీయాల్సిన అవసరం లేదన్నమాట.

ఈల వేసుకుంటూ టేబిల్ దగ్గరచేరి వ్యాసం రాయడం మొదలుపెట్టాడు.

మార్కెట్ కనిష్ట స్థాయికి చేరుకుందనీ, ఇన్వెస్టర్లు, స్పెక్యులేటర్లు భారీ కొనుగోళ్లకు దిగనున్నారనీ, రానున్న వారంలో సెన్సెక్స్ అయిదొందల పాయింట్లు పెరగనుందనీ జోశ్యం చెప్పాడు.

'సాఫ్ట్‌టెక్' షేరు ధరకు రెక్కలు రానున్నాయని, సమీప భవిష్యత్తులో ఆ కంపెనీ బ్రహ్మాండమైన ఫలితాలు ప్రకటించనుందనీ, ఒక విదేశీ కంపెనీ 'సాఫ్ట్‌టెక్'ని టేకోవర్ చేయాలని ప్రయత్నిస్తున్నదనీ...తన ఊహకు తోచిన అబద్ధాలన్నీ రాశాడు.

స్నానం చేసి, ఆ ఆఫీసుకెళ్లి, తన వ్యాసాన్ని ఎడిటర్‌కు అందించాడు.

''నమ్మకమైన సమాచారమేనా?'' ఎడిటర్ తీక్షణంగా చూస్తూ ప్రశ్నించాడు.

రామకోటి తెగింపుతో 'ఔను' అని సమాధానమిచ్చాడు.

★★★

రామకోటి సుడి తిరిగింది.

బ్రహ్మంగారు కాలజ్ఞానంలో రాసింది జరిగినట్టుగానే రామకోటి 'మహర్దశ' పత్రికలో రాసినట్టుగానే స్టాక్‌మార్కెట్ పుంజుకుంది.

అన్నాళ్లూ మార్కెట్‌ని గాభరాపెట్టిన 'ఎలుగుబంట్లు' విశ్రమించాయి.

ఒక్కసారి 'ఎద్దులు' పోట్ల గిత్తల్లా విజృంభించాయి.

నెలరోజుల్లో సెన్సెక్స్ పదిహేనొందల పాయింట్లు పెరిగింది.

'మహర్దశ' పత్రిక అమ్మకాలు రెట్టింపయ్యాయి. కాలమిస్టుగా రామకోటి గిరాకీ పెరిగింది.

ఒక తెలుగు దిన పత్రిక, ఒక ఇంగ్లీషు దిన పత్రిక, రెండు వ్యాపార పక్ష పత్రికలు అతడి వ్యాసాల కోసం పోటీపడుతున్నాయి. 'సాఫ్ట్‌టెక్' కంపెనీ కోసం ఒకటి కాదు, రెండు విదేశీ కంపెనీలు పోటీ పడ్డాయి.

షేరు ధర పన్నెండున్నర నుంచి నూట ముప్పై రూపాయలకు ఎగబ్రాకింది. బుల్స్ అలిసిపోయేలోగానే రామకోటి షేర్లు అమ్ముకుని బయట

డ్డాడు.

హాస్పిటల్‌లో కోలుకు( ున్న రామ్‌సింగ్‌కి లక్ష రూపా యల్ని పూలు, పండ్లతో సహా స ర్పిం చాడు.

రామ్‌సింగ్ బలానికి, కర శత్వా నికి దాసోహం అన్న వాళ్లంతా తను హాస్పిటల్ పాలైన తర్వాత ుఖం చాటేశారు.

రామకోటి నిజాయితీకి, ఆప్యా యతకు రామ్‌సింగ్ కళ్లల్లో ళ్లుబి కాయి.

గతంలో రామకోటి చేత ానిత నాన్ని అనేకసార్లు అవహేళన వేస్తూ తిట్టాడు. లెక్కలేనన్ని సార్లు లరు పట్టుకుని చంపుతానని రామ ోటిని బెదిరించాడు. అవన్నీ గుర కొచ్చి రామ్‌సింగ్ బావురుమన్నాడు.

ఇక నుంచీ వడ్డీ వ్యాపారం మానే స్తానని, ఎవరితోనూ పర ుంగా మాట్లాడననీ రామకోటి తిలో చెయ్యేసి చెప్పాడు.

రామకోటి స్వేచ్ఛా విహ ంలా ఫీలయ్యాడు.


కేవలం ఏభై రోజుల్లో ధఃపా తాళం నుంచి ఆశాశిఖరాలకు చేర్చిన విధికి కృతజ్ఞతలు చెప్పాడు.

రామకోటి చిరునవ్వుతో ురుగు మందు సీసాని చెత్తకుండీల పడే శాడు.

★★★

''మురళీ! ఏమిటి ఇలా ుపో యావ్?''

మూడు మాసాల తర్వాత ారస పడ్డ మురళి దైన్యానికి ప్ర ికలా ఉన్నాడు.



మురళి జీవితం పట్ల మద్ర కృథం వున్న వ్యక్తి. తన ుద్యో గంతో సంతృప్తిపడి తల్లిని, చె యిని పోషిస్తున్నాడే తప్ప ఏనాడ ఆశ లకు, ఆడంబరాలకు పోలేదు

రామకోటికి క్లాస్‌మేట్ అయినా అతడిలా ఆటుపోట్లకు గురయ్యే వ్యక్తి ాదు. ఒకరికి చేత నైన సాయం చేయటమే తప ఇతరులను దేహీ అని ఏనాడూ అడగడు. టువంటి మురళి పూర్తిగా కుంగిపోవటాన్ని రా కోటి జీర్ణించుకోలే కపోయాడు. ఆనాడు నైరాశ ంతో ఆత్మహత్యకు సిద్ధపడ్డ తనకు రామ్‌సింగ్ నారోగ్యం గురించి చెప్పి, 'మహర్దశ' పత్రికకు ్యాసం రాయమని

ప్రో ్సహించిన తర్వాత మళ్లీ ఇదే కనబడడం.

'చెప్పు మురళీ! అమ్మగారు కులాసా యే ా?'' అనుమానంగా అడిగాడు రామకోటి.

'అమ్మ బాగానే ఉంది రామకోటీ! చెల్లి లక్ష్మికే పెద్ద గండం గడిచింది'' చెబుతూంటే మురళి గొ ంతు రుద్ధమైంది.

'ఎందుకు? ఏమైంది?''

'నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయ

డా.కె.పూర్ణచంద్రరావు

త్నించింది. అదృష్టవశాత్తూ అమ్మకు అనుమానం వచ్చి త్వరగా హాస్పిటల్‌కు తీసుకెళ్లటం వల్ల ప్రాణా పాయం తప్పింది.''

''ఓ మైగాడ్! అరవిచ్చిన గులాబీలా ఉండే పిల్ల. అంత కష్టం ఏమొచ్చింది?''

''ఏం చెప్పను రామకోటీ! లక్ష్మిది కలలు కనే స్వభావం. అల్లారుముద్దుగా పెంచి నేనే చెడగొట్టా నేమో! ఎర్రగా, బుర్రగా ఉండి, కారుల్లో కాలేజీకి వచ్చే సురేష్ అనే కుర్రాడిపై మోజు పెంచుకుం ప్రేమిస్తున్నాడని భ్రమించింది. సురేష్‌కి మరో అ

# సొంత లాభం కొంత మానుకుని...

జీవితం కష్టసుఖాల మజిలీలతో కూడిన ఒక సుదీర్ఘ యాత్ర. కష్టసుఖాలు వెలుగు నీడ ంటివి. ఒకటి తర్వాత ఒకటి రాక ప్పదు. సరైన ప్రణాళిక, ప్ర త్నాల ద్వారా వీలైనంత వరకూ వితాన్ని సుఖమయం చేసుకోవచ్చు.

కానీ అనివార్యమైన ంఘట నల్ని ఆహ్వానించి అనుభ ంచాలి. దీనికి ఓర్పు, ధైర్యం ావాలి. మనిషి తప్పనిసరైన దాన్ని దుర్కో డానికి సాహసిస్తే సగ కష్టం పోతుంది. 'అనివార్యమైన దానికి సహకరించి తోడ్పడు' న్నాడు 'డేల్ కార్నెజ్'. నిజమే, ఇ ువంటి ఫీలింగ్‌తో జీవిత సమస్య కు పరిష్కార మార్గం కనిపిస్తుంద

మనసుని నిష్కళంకం చేసుకుని సమస్యను ఎదుర్ డానికి ప్రయత్నిస్తే ంతరాత్మ ఎంతో సహకరిస్తుంది స్వయం శిక్షితమైన మనసు గంభీరంగా వుంటుంది. ''నేను సహ ంతో జీవించాలి. దానికి తగిన ాధన చేయాలి...'' అని మీకు మీ ే ఉపదేశం చేసుకోవాలి. వెంటనే మనసు అదే పరిస్థితుల్లో వున్న ారుగువాడి జీవితాలతో పోల్చి ాసుకోవడం మొదలుపెడుతుంది దీనివల్ల లోకంలో అందరితోబా మీరు కూడా ఒకరైపోతారు. ేవే పరిస్థితులుగానీ అంతకంటే హీ ాతిహీనమైన పరిస్థితులలో వు న్నవారిలో మీరూ ఒకరు అని అ మవుతుంది.

ఇతరుల క ష్టాలపట్ల మీలో అవగాహన వుంటే...మీలో ధైర్యోత్సాహాలు మరింత పెరుగుతాయి. మీరు అనుకునే దానికన్నా ఎంతో ధైర్యవంతులని తెలుసుకోగలుగుతారు. 'అన్ని కష్టాల మధ్య వాళ్ళు ధైర్యంగా నడుస్తున్నప్పుడు, దీనికే నేనిలా కృంగిపోతే ఎలా--' అన్న ఆలోచన మీకొస్తుంది. మీలో ఎంతో ధైర్యం వుంది. దాన్ని మేల్కొలపండి. కళ్ళు కనిపించని మిల్టన్, చెవులు వినిపించని బీతోవెన్, పోలియోతో బాధపడిన రూజ్‌వెల్ట్, చెవిటి, గుడ్డి, మూగ అయిన హెలెన్ కెల్లర్, వీరందరి గురించి ఒకసారి ఆలోచిస్తే, తగినంత ఓర్పు, సహనం వాటంతట అవే వస్తాయి. చెవిటి వాడైన 'జాక్ ఆష్లే' చెవిటి వారి శ్రేయస్సు కోసం పార్లమెంటులో తీవ్రమైన పోరా చేసాడు. లిప్ రీడింగ్ నేర ్నాడు. చెవిటివారి సమస్య తెలుసుకున్నాడు. పార్లమెం సభ్యుడుగా చెవిటివారి సమస్య తీర్చమని ప్రభుత్వంతో పో డాడు.

ప్రతీ మనిషీ తనెలాంటి హాయ స్థితిలో వున్నా, పక్కవా మేలు కోరాలి. చేయగలిగితే సహాయం చేయాలి. ప్రతి వ్యక్తి..తన తోటివాడికి ఏదో ఒక మేలు చేస్తే, లోకంలో బాధలనేవే వుండవు. ప్రతీ మనిషి స్వంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి సహాయపడితే...ఈ ప్రపంచమే సుఖసౌభాగ్యాలతో తులతూగుతుంది.

**-సింధు**

ధికారి కూతురితో పెళ్ళి ని ్రయమైందని తెలియగానే తట్టుకోలేక ఆత్మహ ్యకు పాల్పడింది..'' ఏమీ దాపరికం లేకుండా చె ుతున్న మురళి సిన్సియారిటీని మనసులోనే మె ్చుకున్నాడు.

''నేనొకసారి లక్ష్మిని ాడొచ్చా?'' రామకోటి అభ్యర్ధనగా అన్నాడు.

మురళి తలూపి, రామ ోటిని ఇంటికి తీసుకెళ్ళాడు.

మురళి ఇల్లంతా విషాద ఆవరించినట్లుంది.

తల్లి పార్వతమ్మ నిర్జీవం ా కనిపించింది. వాళ్ళిద్దరికీ మంచి నీళ్ళు తెచ్చిచ్చి ది.

''డిగ్రీలో నా క్లాస్‌మేట్ రామకోటి నీకు తెలుసుగా అమ్మా. ప్రస్తుతం జర్నలిస్టుగా ఉంటున్నాడు.''

ఆమెకు రామకోటి వి యంగా నమస్కరించాడు.

''లక్ష్మీ! ఒక్కసారి రా మ్మా! నా స్నేహితుడు రామకోటి నిన్ను చూడాలని వచ్చాడు'' ము ళి పిలుపుకి లోపలి నుండి నిశ్శబ్దం సమాధానం.

''దాని పరిస్థితేమీ బా లేదు బాబూ! గులాబీని ఆశించి ుళ్ళబారిన పడింది. చేసిన తప్పుకి శ్చాత్తాపంతో మనుషుల మధ్యకు ావటం లేదు'' పార్వతమ్మ సర్ది చెప్పబోయింది.

''ఒక్క చిన్న తప్పుకే ూరేళ్ళ జీవితాన్ని బలివ్వాలా? ప్పులు చే యని మనుషులెవరుంటారు. అవగాహన లేని వ యసులో పొరబాట్లు సహజం. అంతమాత్రం చే త నలుగురితో కలవకపోతే ఎలా?'' రామకోటి ా టల్లో ఆప్యాయత ధ్వనించింది.

జవాబుగా లోపలి నుండి వెక్కి వెక్కి ఏడు స్తున్న శబ్దం.

మురళి లోనికి వెళ్ళి, లక్ష్మిని అనునయిస్తూ బ యటకు తీసుకొచ్చాడు.

లక్ష్మి కన్నీటితో కడిగిన ముత్యంలా ఉంది.

''లక్ష్మీ! జీవితం చాలా చిత్రమైంది. నిరంతరం వెలుగునీడలతో దోబూచులాడుతుంటుంది. న ాడు నెలల క్రితం ఆర్థిక ఒత్తిళ్ళతో నేనూ ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. మురళి ఫోన్ ా వటం ఓ నిముషం ఆలస్యమైతే విషం మింగేసే వ ాడినే. మురళి చెప్పిన వార్త నాలో భయాన్ని పోగొ ్టింది. ఈ మూడు నెలల్లో నా దశ తిరిగి ఆర్థిక పరిస్థితి మెరుగైంది. ఇప్పుడా బలహీన క్షణాలు గుర్తుకువస్తే నవ్వొస్తుంది. విధి ఆడించే నాటకానికి అడుగడుగునా మలుపులే. లక్ష్మీ! నువ్వింకా చిన్నదానివి. నీ ముందెంతో విలువైన జీవితం ఉంది. ధైర్యం తెచ్చుకొని ముందడుగు వేయాలి'' రామకోటి మాటలు ఆమెకెంతో స్వాంతన నిచ్చాయి. ఆశ్చర్యంతో అతడి ముఖంలోకి కళ్ళు పైకెత్తి చూసింది.

''నాపై సానుభూతి చూపటం తేలికే. కాని నా తప్పుని మన్నించి ఎవరైనా ఆదరిస్తారా?'' లక్ష్మి వేసిన సూటి ప్రశ్నకు జవాబుగా రామకోటి మందహాసం చేసాడు.

''ఆ అవకాశం మరెవరికో ఎందుకిస్తాను?...నువ్వు సరేనంటే నేనే నా అర్ధాంగిగా చేసుకుంటాను.''

లక్ష్మి కళ్ళల్లో విస్మయం...అంగీకారం...ఇసంతోషం...సిగ్గు ఒకదాని వెంట ఒకటి ప్రతిఫలించాయి.

మురళి మిత్రుడి ఔదార్యానికి చలించిపోయాడు.

పార్వతమ్మకు జరుగుతున్నది కలో, నిజమో తెలియని స్థితి.

''అమ్మయ్య! ఇన్నాళ్ళకు ఈ అనాథకి ముగ్గురు ఆత్మీయుల అండ దొరికిందన్నమాట.''

రామకోటి మాటలకు ఆ ముగ్గురి ముఖాల్లోనూ చిరునవ్వులు చిందాయి.

★

